



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 18, జూన్, 2025




# ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి

## ముజమ్మిల్ ఖాన్





- ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు
- ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి, వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు
- బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహణ

5లో



# మొండికుంట బీట్‌లో అటవీ భూముల అన్యాక్రాంతం

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** ఇటీవల సూర్య దిన పత్రికలో అటవీ శాఖకు కృష్ణ ఓ వరం అనే కథనం ఈ నెల14న ప్రచురితమైంది. ఈ కథనంలో జిల్లా అటవీ శాఖ అధికారి గురించి రాసి వెంటనే... ఓ బీటు ఆఫీసర్ దొరికినంతా దోచుకో.... దోచుకున్నది దాచుకో... అనే ధోరణిలో ముందుకు సాగుతున్నాడని రాస్తున్నారెంటని అవాక్కవుతున్నారా... తప్పు చేస్తే ఎంతటి వారినైనా క్షమించము... మంచి చేస్తే పది మందికి తెలియ జేస్తామనడం "సూర్య" పత్రిక శైలి అని చెప్పవచ్చు. ఇందులో ఇంకో కోణం దాగుంది. అదేంటంటే... జిల్లా అధికారి ఇలాంటి బీటు ఆఫీసర్ భరతం పడతారనేదే మా ఉద్దేశ్యం. మొండికుంట బీట్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఆయన రేంజ్ పరిధిలో ఆయన తప్ప ఇతర అధికారులు మొండికుంట బీట్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా ఒడిదుడుకులు జరుపుకుంటూ అటవీ భూములు కాపాడే క్రమంలో గతంలో పనిచేసిన సిబ్బంది ఒక్కరో ఇద్దరో తప్ప ఎవరు అక్రమాలకు అవినీతికి పాల్పడకుండా

- అతివినయం... అమాయకం ఆయన అస్త్రాలు....
- వాల్టా చట్టం... ఉన్నతాధికారులకు చెప్పాలనడంలో దాగున్న ద్వంద్వ నీతి
- ఆయన అడుగు పెడితే భూములు అన్యాక్రాంతం...
- అటవీ భూముల అక్రమణకు ఆయన తోడ్పాటు
- బీట్ ఆఫీసర్ అక్రమాలపై ఉన్నతాధికారులు స్పందించాలి

2లో



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలసి రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ నెల చివరి నాటికి రహదారులపై ఉన్న గుంతలు అన్ని పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు.

2లో



# మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా..

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ ఉద్యమం తొలిదశ ఉద్యమకారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో 1969 తెలంగాణ ఉద్యమ రథసారధుల సమ్మేళనం" జరిగింది.

2లో

# మొండికుంట బీట్‌లో అటవీ భూముల అన్యాక్రాంతం

మొదటి పేజీ తరువాయి

తన ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తూ అటవీ సంపదను, భూములను అన్యాక్రాంతం కాకుండా, అక్రమంగా స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి ఉన్నతాధికారుల సహకారంతో ప్లాంటింగ్ చేయడం జరిగింది. కానీ ఈ బీట్ ఆఫీసర్ చార్జి తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు అక్రమాలు ఎక్కువ. మొండికుంట బీట్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి సుమారు రెండేళ్లలోనే, భూములు అన్యాక్రాంతం జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లకుండా, అతివినయం ప్రదర్శిస్తూ, అమాయకంగా కనిపిస్తూ తమ అస్త్రాలు ప్రదర్శిస్తూ... అందరి ముందు ఏమీ తెలీదన్నట్టుగా నటిస్తూ... మతలబు పనులు చేసుకుంటున్నాడనే ఆరోపణలున్నాయి. అటవీ సంపద కోల్పోవడం, భూముల ఆక్రమణ గురికావడం, జామాయిల్ తోటలో అక్రమణా నరికివేత పలు సమస్యలతో చాప కింద నీరుల విధులు నిర్వహిస్తున్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దహన సంస్కారాలకు ఫైర్ వుడ్ కావాలన్నా...పల్లెల్లో చెట్టు నరకాలన్న వాల్టా చట్టం...నిబంధనలు ఉల్లంఘించవద్దని హూకుమ్ జారీ చేస్తారు బీట్ ఆఫీసర్...మొండికుంట బీట్ ప్రాంతంలో చీమ చుటుక్కుమన్న ఆ బీట్ ఆఫీసర్ దృష్టికి వెళ్లిన తర్వాతే పని చేయాలంటూ ఆ ప్రబుద్ధుడు హూకుం జారీ చేస్తారు. చనిపోయిన మనిషిని వ్యక్తి దహన సంస్కారాలు చేయాలంటే కావలసిన ఫైర్ వుడ్ కి ఆయన అనుమతి ఇవ్వాల్సిందే... పల్లెల్లో నివాస స్థలాల్లో విద్యుత్తు లైనులకు అడ్డం వచ్చిన, కోతుల బెడదకు చెట్లు నరికితే వారిపై ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తానంటూ అనేక దఫాలుగా బీట్ ఆఫీసర్ ప్రజలను సతమతం చేస్తూ... లేకపోతే వాల్టా చట్టం కింద నరికిన చెట్టుకి రూ.500లు ఫైన్ చెల్లించాల్సిందేనంటూ పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రవర్తించడం కొత్త వారు ఎవరైనా చూస్తే నిజంగా ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నాడని పప్పులో కాలేసుకుంటున్నారు... ఇదంతా ఒక నాటకం... ఆయన అందరి ముందు మంచి వాడినని అనిపించుకోవాడం కోసమే ఈ పాట్లని ఆయన స్వభావం తెలిసిన వారు అంటున్నారు.

## బీట్ ఆఫీసర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా.??..లేదా!

బీట్ పరిధిలో జరిగిన అక్రమాలపైకిఉన్నతాధికారులు స్పందించి చర్యలు ఏమైనా తీసుకుంటారా అని మండల ప్రజలు ఎదురు చూస్తున్నారు. గత కొన్నేళ్లుగా మొండికుంట బీట్లో ఎటువంటి అన్యాక్రాంతం జరగకుండా అటవీ సంపదను కాపాడుకుంటూ వస్తున్న సిబ్బంది నుండి రేంజ్ ఆఫీసర్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ అటవీ సంరక్షణలో వారు నిమగ్నమై ఉంటే, ఈ బీట్ ఆఫీసర్ అక్రమాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, అవినీతికి పాల్పడుతున్నాడా, ఇక రాజకీయ ఒత్తిళ్లకు, బెదిరింపులకు తల ఒగ్గుతున్నాడా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. భూముల అన్యకాంతం జరుగుతున్న విషయంపై, సమాచారం ఇచ్చిన స్పందించిన బీట్ ఆఫీసర్ కొందరు అధికారులు మొండికుంట బీట్లో భూముల ఆక్రమించుకొని అన్యాక్రాంతం చేస్తూ అధునాతనమైన యంత్రాలను ఉపయోగిస్తున్న విషయాన్ని స్థానికులు కొందరు బీట్ ఆఫీసర్, సెక్షన్, పై స్థాయి అధికారులకు చరవాణి ద్వారా అనేకమార్లు సమాచారం ఇచ్చిన స్పందించకపోవడంతో అ టవిశాఖ సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు అవినీతి జరిగిందనేది ఇదే నిదర్శనని అర్థమవుతుంది. అశ్వాపురం రేంజ్ పరిధిలో అన్యాక్రాంతం భూములపై అటవీ శాఖ విజిలెన్స్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి భూములు కాపాడాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే, కిందిస్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు, అక్రమాలకు పాల్పడుతున్న రేంజ్ పరిధిలో కొన్ని బీట్లలో అన్యాక్రాంతమైన భూములు, అటవీ సంపదకు నష్టం జరిగిన ప్రాంతాలను రాష్ట్ర స్థాయి, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టి సంబంధిత సిబ్బంది అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# గిరిజన డిఎల్ఈడి కళాశాలలో సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

## భద్రాచలం ఆకీడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహులు వెల్లడి...



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )** – గిరిజన డి ఎల్ ఈ డి కళాశాల 11వ బ్యాచ్ ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 -26 విద్యా సంవత్సరం కాను కళాశాలలో ఖాళీలు 50 సీట్లకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు..ఏజెన్సీ ప్రాంత వాసులు అయ్యి ఉండాలని, విద్యార్థులు ఇంటర్మీడియట్ లో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. ఈనెల 16 నుండి జూలై 10వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. గిరిజన డి ఎల్ ఈడి కళాశాల 2014-15 విద్యా సంవత్సరంలో ప్రారంభమైందని, ఈ కళాశాల కేవలం ఏజెన్సీ ప్రాంత విద్యార్థులను ఉపాధ్యాయులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన ఏకైక ప్రత్యేక కళాశాల అని, ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎటువంటి అర్హత పరీక్షలు లేకుండా కేవలం మెరిట్ ఆధారంగా సీట్లు ఎంపిక చేయటం కళాశాలలో ఉన్న ప్రత్యేకత అని, ఈ కళాశాలను 2014లో ఏకపాకలో పక్కా భవనాలతో ఏర్పాటు చేసినప్పటికీ ఆ తర్వాత రాష్ట్ర విభజన సమయంలో ఏటపాక ఆంధ్రకు వెళ్లడం వలన ఈ కళాశాలను 2015 నుండి భద్రాచలంలోని గిరిజన బీఈడీ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని, 2014 నుండి ఈరోజు వరకు 10 బ్యాచులు పూర్తిచేసుకుని మొత్తం 450 మంది విద్యార్థులకు ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వడం జరిగిందని, దీనిలో దరిదాపుగా 49 మంది ఎస్జిటి ఉద్యోగాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు చేయడం గర్వకారణమని ఆయన అన్నారు. కళాశాలలో మొత్తం 50 సీట్లు ఉండగా కేవలం తెలంగాణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డీఎడ్ కళాశాల లేకపోవడం వల్ల గిరిజన డి ఎల్ ఈ డి కళాశాలకు ఎస్సీఆర్‌టి వారు నిర్వహించే ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్, ఇతరత్రా శిక్షణలో ప్రత్యేక గుర్తింపు ఉందని, 2023 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము ఎస్జీటీ పోస్టులకు కేవలం డిఈడి చేసిన వారు మాత్రమే అర్హులు అని తీర్పు ఇవ్వడంతో గిరిజన బి.ఎడ్ కళాశాలకు మరింత ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఈ కళాశాలలో ప్రత్యేకతలు, ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ఏకైక కళాశాల, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా అనగా పూర్తిగా మెరిట్ ద్వారా సీట్ల కేటాయింపు, ప్రతి సంవత్సరం 100% డిస్టింక్షన్ లో ఫలితాలు, కళాశాల ప్రాంగణంలో మహిళలకు ప్రత్యేకమైన హస్టల్ సదుపాయం, విద్యార్థులకు ప్రత్యేకమైన లైబ్రరీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన ప్రక్రియలో మరియు డీఎస్సీ సంబంధించిన అంశాలు పాఠ్యాంశాలతో పాటు బోధించుట, టిఎల్ఎం వర్క్ షాప్స్ సెమినార్స్, డిబేట్స్, పరీక్షలు నిర్వహించుట, నాణ్యమైన విద్యా బోధన, థియరీ మరియు ప్రాక్టికల్ సమ ప్రాధాన్యత కల్పించుట, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఆయన అన్నారు. కావున దరఖాస్తు చేయు అభ్యర్థులు ప్రిన్సిపాల్, డి ఎల్ ఈ డి కళాశాల చర్ల రోడ్డు భద్రాచలం నందు సంప్రదించాలని, ఈ దరఖాస్తులు ఉట్నూరు మరియు ఏటూరునాగారం ఐటీడీఏలలో కూడా లభిస్తాయని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కొరకు ప్రిన్సిపాల్ వైకెడి భవాని ఫోన్ నెంబర్లు 9959575539,9949493416 లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



మొదటి పేజీ తరువాయి

ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రామవరం ట్రామా కేర్ కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం లో సిపిఆర్ మానిక్యూర్ కిట్లు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికిఅధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజార్ మరియు చిన్న బజార్ ప్రాంతాలలో పార్కింగ్ కొరకు అనువైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు.రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం రహదారి భద్రతపై రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్,జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా...

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ఉద్యమకారులను అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు^ు 1969 తెలంగాణ ఉద్యమం కొత్తగూడెం పట్టణంలో ప్రారంభమైందని ఆనాటి ఉద్యమమే మలిదశలో ఉవ్వెత్తున ఎగిసి రాష్ట్ర సాధనకు తోడ్పడిందన్నారు. తొలి దశ ఉద్యమంలో కొత్తగూడెంకు చెందిన ఇద్దరు ఉద్యమకారులు మరణించారన్నారు. మలిదశ ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది అసువులు బాసారని తెలిపారు. ఆనాటి ఉద్యమకారులను, వారి కుటుంబాలను గత తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఉద్యమ కారులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా , భారతీయ కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్, ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి, 1969 తెలంగాణ ఉద్యమ నాయకులు వి.శాంతిరాం, పలివేల సాంబశివరావు, ఎస్.నరసయ్య ఎండి.రసూల్, శ్రావణ బోయిన నరసయ్య, జొన్నలగడ్డ కనకరాజు, గోపీచంద్, గుండా నరేందర్ రావు, లక్ష్మీనారాయణ, ఎండి రషీద్, మల్లెల రామనాథం, చింతలచెరువు గెర్షోము, సృజని గౌడ్, డి.లావణ్య, బి.గాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగు, మామిళ్ళ వాయి అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట





**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో మామిళ్ళ వాయి, మల్లెలమడుగు అంగనవాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సెంటర్ నిర్వాహకురాలు, గద్దల నాగమణి, బొర్రారజిత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ ధనలక్ష్మి హాజరై ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నిండిన విద్యార్థులను ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో జరిపించడం, అంగన్వాడీ కేంద్రాలకు పంపించడంవల్ల మెరుగైన విద్యతోపాటు పిల్లలకు ఆటపాటలు, నిర్వహించడం వలన వారికి శారీరక అభివృద్ధి, మానసిక ఒత్తిడి లేకుండా ఉల్లాసంగా ఉంటారని ఆమె అన్నారు. దీనిలో భాగంగాక్ తల్లిదండ్రులకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్ రమేష్, గర్భిణీ స్త్రీ లు బాలింతలు అంగన్వాడీ టీచర్లు ఎం కళావతి, కే, శ్రీలత,, పద్మ, పి, లత బొర్రా, రజిత, తల్లులు, గ్రామస్తులు, పాలుగోన్నారు.

## గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలి సిపిఐ నాయకులు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని రుద్రంపూర్ గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గనగళ్ల వీరస్వామి, రుద్రంపూర్ సిపిఐ శాఖ కార్యదర్శి తోట సంతోష్ (రాజు) గ్రామపంచాయతీ కార్యదర్శి నరేంద్ర ప్రసాద్ తో మంగళవారం చర్చించి కార్మిక సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని తెలిపారు. అలాగే వర్షాకాలం దృశ్య ప్రజలు జ్వరాల బారిన పడకుండా, ఇబ్బందులకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా వీధుల్లో చెత్త చెదారం లేకుండా, డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి నిల్వ ఉండకుండా, పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిలువలు ఉండకుండా, ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, బ్లీచింగ్ చల్లుతూ, మురుగు నీరు నిల్వలు ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేసి లావా అభివృద్ధి చెందకుండా, దోమలు వ్యాప్తించకుండా, ప్రజలకు జ్వరాల బారిన పడకుండా, అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి సానుకూలంగా స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తగు చర్యలు చేపడతామని తెలిపారు.

## రైతు బాంధవుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### రైతు భరోసా పై హర్షం వ్యక్తం చేసిన మాజీ జడ్పిటిసి పైడి..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలపరుస్తూ చేసిన వాగ్దానాలను నిజం చేస్తూ ప్రభుత్వం విజయ పదంలో ముందుకు సాగుతుందని మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు అన్నారు. వ్యవసాయానికి పెట్టుబడి సహాయంగా అందిస్తున్న రైతు భరోసా రైతుల ఖాతాలలోకి జమ చేయడంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పైగా అన్ని రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పైడి కృతజ్ఞతలు తెలిపారు రైతుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి తుమ్మల రైతు బాంధవుడుగా రైతుల హృదయాలలో చెరగని ముద్రను వేసుకున్నారని ఈ క్రమంలోనే రైతుల కుటుంబాలలో ఆనందము చూడటానికి తపించే ఏకైక నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని ఈ ప్రాంతంలో పామాయిల్ పంట విస్తరించడానికి ఆయన చేసిన కృషి అమోఘం అని నేడు పామాయిల్ రైతులు వారి కుటుంబాలతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారు అంటే దానికి ముఖ్య కారణం మంత్రి తుమ్మల అని గుర్తు చేశారు. ఈ ప్రాంత రైతాంగం అంతా ఆయనకు అన్నివేళలా రుణపడి ఉంటారని ఆయన అన్నారు.

## సమాధులను కూల్చి కబ్జా చేసిన వారికి రాజకీయ నాయకుల అండదండలా





**ప్రాణాలను అడ్డుపెట్టి అయినా సరే సమాధుల స్థలాన్ని కాపాడుకుంటాం**

**కళ్ళముందే ఇంత దారుణం జరుగుతున్న పట్టించుకునే నాధుడుడే కరువయ్యారు.....**

**విలేకరుల ఎదుట క్రైస్తవుల ఆవేదన**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** గత 150 సంవత్సరాల నుండి ఇల్లందు పట్టణంలో క్రైస్తవులు మృతి చెందితే ఇక్కడే సమాధులను కట్టుకుంటున్నామని, ఇటీవలే సమాధుల స్థలాన్ని కొందరు ఖబ్జా చేసి ఆనవాళ్లు లేకుండా చేశారని పట్టణానికి చెందిన అందరు క్రైస్తవులు విలేకరుల ఎదుట తమ ఆవేదనను వెలిబుచ్చారు. స్థానిక కొత్త బస్టాండ్ ఎదురుగా ఒకటిన్నర ఎకరాల భూమిలో తమ పూర్వీకుల నుండి సమాధులను నిర్మించుకుంటున్నామని, కబ్జాదారుల నుండి రక్షించాలని ఎమ్మెల్యే కు విన్నవించిన ఏమాత్రం ప్రయోజనం చేకూరలేదని వారు ఆరోపించారు. ధరణి యాప్ లో క్రైస్తవుల సమాధులను చూపెడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. తన భర్త, కుమారుని సమాదులు కూడా ఇక్కడే ఉన్నాయని, తన మరణాంతరం తన సమాధిని కూడా ఇక్కడే నిర్మించుకోవాలని భావిస్తున్నట్లు కరబండి మరియమ్మ తెలిపారు. అదేవిధంగా అమర్లపూడి సుశీల మాట్లాడుతూ తన తాత, తండ్రి, మామ ల సమాధులు కూడా ఇక్కడే ఉన్నాయని విలపిస్తూ చెప్పారు. అక్రమ దారులు జెసిబి తో సమాధులను కూలగొట్టి భూమినీ మొత్తం దున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి పుష్పరాజు క్రింబ్రోచ్ జంగాల బాలస్వామి కె ముత్తయ్య జార్జి భాస్కర్ గాలి అగ్నిసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

### గ్రామీణ ప్రజల సమస్యలపై స్పందించేది సిపిఐనే

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** వందేళ్ల సుదీర్ఘ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని ఉమ్మడి సీతారాంపురం, వేపలగడ్డ, లాలుతాడా పంచాయతీల పరిధిలోని 14 గ్రామాల మహాసభ సోమవారం రాత్రి జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారంకోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తోందని, ప్రజలకు సేవలందిస్తున్న ఫలితంగానే గ్రామాల్లో సిపిఐని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. పోడు భూములకు పట్టాలు, సంక్షేమ పథకాల అమలుకోసం సిపిఐ నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయిలో రైతులకు రైతు భరోసా అందించాలని, వరికి రావాల్సిన బోనస్ క్వింటాకు రూ.5వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, నూనావత్ గోవిందు, దారావత్ శ్రీను, బానోత్ నెహ్రూ, సాపావట్ రవి, జర్పుల ఉపేందర్, నూనావత్ చింటూ, బోడ రాములు, గుగులోత్ శ్రీను, సంపత్, బానోత్ పరుశరాం, శాపావత్ వినోద్, భీమా, నర్సింహా, భిక్కులాల్, బానోత్ రమేష్, మోహన్, బానోత్ బురో, సురేష్, మంగీలాల్, ఆదినారాయణ, యాకూబ్, ముత్తయ్య, బాలకృష్ణ, శంకర్, హరి, చిన్న, జగన్ మోహన్ దాస్, నూనావత్ రమేష్, లకావత్ కిషన్, శరత్ చంద్, బాలు, బోధ రాము, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేటు విద్య సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడీ ని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్ డిమాండ్ చేశారు. ఫీజు దోపిడీని అరికట్టాలినీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలినీ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలినీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఈఓ శ్రీరామ్ మూర్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు అజిత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పాల్వంచలో విచ్చలవిడిగా వెలసిన కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాక విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ మొత్తం తమ దగ్గరే కొనాలని షరతులు పెడుతున్నారని వాటిని తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు అమ్ముతున్నారని తక్షణమే ఈ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు ఏఐఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల సృజన్, వెంకటేష్, చందూలాల్, రాజు, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రం లోని రైతులకు వానాకాలం పంట పెట్టుబడి సాయంకింద రైతు భరోసా పథకం ద్వారా పూర్తి స్థాయిలో సాగు చేసేటువంటి ప్రతీ ఎకరాకు రూ. 6000 రైతుల ఖాతాల్లో జమ చేసి రైతన్నలకు అండగా ప్రభుత్వం నిలిచిన సందర్భంగా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతన్నలు, పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మాట్లాడుతూ వానకాలం పంట పెట్టుబడి సాయం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగు చేసేటువంటి ప్రతి ఒక్క ఎకరాకు రైతు భరోసా అందించి రైతన్నలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నపటికీ ప్రభుత్వం పథకాలను అమలు చేయటంలో వెనకడుగు వేయకుండా ప్రజా పరిపాలన అందిస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కార్యకర్తలు కృషి చేయాలనీ నాయకులు ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, బండ్ల రజనీ, సరోజిని, సరిత, రజియా, భద్రు, లక్కినేని శ్యామ్, శంకర్, మధురెడ్డి, వీరభద్రం, సర్దార్, చందర్ సింగ్, శివ, బొడ్డు అశోక్, రాసమళ్ళ నర్సయ్య, అఫ్రోజ్, నవీన్, బన్సీలాల్, కోటి, చెన్నయ్య, పూన్య నాయక్, ఊకె నరేందర్, ఊకె రామకృష్ణ, సత్యం, విజయ్, సంజయ్, బానోత్ రవి, ఈశ్వర్, ఇస్లావత్ గణేష్, నగేష్, ధర్మయ్య గౌడ్, బానోత్ శంకర్, హనుమంతు, గోవర్ధన్, జింకల రాజు,వెంకటి, శివాజీ, శేఖర్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న పట్టాదారు పాస్ బుక్ ఆన్లైన్ సేవలు

**-ఏఓ చంద్రశేఖర్ రెడ్డి..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** నేటితో పట్టాదార్ పాస్ బుక్ ఆన్లైన్ సేవల గడువు సమయం ముగియనున్నదని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాసుబుక్ కలిగిన రైతులు వెంటనే వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి పట్టాదారు పాస్ పుస్తకం, మనుగడలో ఉన్న బ్యాంకు ఖాతా పుస్తకము, ఆధార్ కార్డు అందజేసి ఈ సీజన్ నుండే రైతు భరోసా పొందగలరని రైతులను కోరారు.

## రైతు భరోసా జమ పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకుడు రాధాకృష్ణ..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పెట్టుబడి సహాయంగా రైతుల ఖాతాలలో రైతు భరోసా పైకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి జమ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం తపించే ఏకైక రైతు ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఈ క్రమంలోనే రైతు పెట్టుబడి రైతు భరోసా సహాయాన్ని రైతులకు అందజేయడానికి కృషిచేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బద్దుతండా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగ ప్రాముఖ్యతపై అవగాహన

**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ యోగా దినోత్సవాల్లో భాగంగా మంగళవారం టేకులపల్లి మండలం బద్దుతండాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి యోగా ప్రాముఖ్యతపై విద్యా బోధన చేసి వారిచే యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా పిల్లలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ మాట్లాడుతూ ప్రాచీన యోగా భారతీయుల అమూల్య సంపద అని దీనిలోని విశేషమైన ఆరోగ్య రహస్యాలు తెలిసిన ప్రపంచ దేశాలన్నీ దీనిని ఆచరించి లబ్ధి పొందుతున్నాయని యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి మెదడుకు శక్తిని ఇస్తుందని జీవనక్రియలను మెరుగుపరిచి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులను దూరం చేస్తుందని నిద్రలేమి సమస్యలను దూరం చేస్తుందని ఎముకలను దృఢంగా చేస్తుందని జీర్ణ క్రియను మెరుగుపరుస్తుందని శ్వాసక్రియను మెరుగుపరిచి శరీరమంతటికి చక్కటి ప్రాణవాయువుతో కూడిన మెరుగైన రక్త ప్రసరణకు తోడ్పడుతుందని ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నవి కాబట్టి ప్రతి ఒక్కరూ భారతీయ సంప్రదాయ యోగా ని ఆచరించి దాని ఫలితాలు అనుభవించి సుఖవంతమైన ప్రశాంతమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణవ, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, స్టాఫ్ నర్స్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయులు రమాదేవి, మహేష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బందితో పాటు ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ, యోగా శిక్షకురాలు ప్రమీల, ఫార్మసిస్ట్ రజిత, విజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, స్వప్న, ఆశా కార్యకర్తలు విజయ, కవిత, మంగ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ తనదైన ప్రత్యేకతను చాటారు

**తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం సూర్య బ్యూరో :** జిల్లా కలెక్టర్‌గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ ను ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి





**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**అమ్మ మాట, అంగన్వాడి బాటలో చిన్నారులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో “అమ్మ మాట, అంగన్వాడి బాట” కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నారు అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు అని, అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉందన్నారు. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృత్తుల, దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ఐసిడిఎస్ పిడి ,సిడిపిఓ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసానిధులు విడుదల

**ఆనందాన్ని వ్యక్తం చేసిన రైతన్నలు..**

**భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అరుణ్ రాజ్..**



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** రైతు సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతి రాల అరుణ్ రాజు అన్నారు. రైతులు వ్యవసాయ సాగు పెట్టుబడి కి ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడం తో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వానాకాలం సీజన్ కు రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా తొలి రోజు రెండు ఎకరాలు ఉన్న ప్రతిరైతుకు రూ, 6వేలు చొప్పున 41.25 లక్షల మంది రైతులకు 2,349.83కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన సర్కార్ కాంగ్రెస్ సర్కార్ అన్నారు.. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారికి వచ్చే తొమ్మిది రోజులలో నిధులు రైతన్నల ఖాతాల్లో జమ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులను కష్టాన్ని తెలుసుకున్న రైతుల పక్షాన పని చేయడం ఇది రాష్ట్ర చరిత్రలో చారిత్రక నిర్ణయం అన్నారు. రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు ఏడాదికి రూ, 12వేలు చొప్పున రైతు భరోసా ప్రభుత్వ అందిస్తుందని తెలిపారు.. సన్నధాన్యం రైతులకు కింటాకు రూ,500బోనస్ రూ, 1,199కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. పది ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు,బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతులు కష్టాన్ని గుర్తించలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వము రైతుల కష్టాన్ని గుర్తించి రైతుల సంక్షేమం కోసం పని చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు పిచ్చి మాటలు, మానుకోవాలని ఆయన హెచ్చరించారు. రైతుల శ్రమను గుర్తించి వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కారు పని చేస్తుంటే ఓర్వలేనితనము టిఆర్ఎస్ నాయకుల మనుషుల నుండి తొలగించి ప్రజా ప్రభుత్వాన్ని గౌరవించండి అని హితవు పలికారు. ఈ సందర్భంగా రైతు భూసాగుకు ముందుగానే రైతుభరోసా విడుదల చేసినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ అభినందనలు తెలిపారు.

## కోక్యాతండాలో భారతీయ జనతా పార్టీ ప్రజా సంకల్ప సభ ఏర్పాటు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కొక్యతండా గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తేజవత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో మోడి 11సంవత్సరాల పాలనలో భాగంగా వికసిత్ భారత్ అమృత కాలం, సేవ సుపరిపాలన, పేదల సంక్షేమానికి మరింతగా అభివృద్ధి ఆకాంక్షిస్తూ మంగళవారం ప్రజా సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీచర్స్ సెల్ కన్వీనర్ హాతీరంనాయక్, మురళి కృష్ణ (రాష్ట్ర యువమోర్చ కార్యవర్గ సభ్యులు ) హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడి పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను వివరించటమే కాకుండా, శత్రు దేశాలతో యుద్ధ వాతావరణ సమయంలో తీసుకున్న నిర్ణయాలను, మిత్ర దేశాలతో కలిసి భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విధానాన్ని వివరించారు. ప్రపంచంలోనే భారతదేశంలో పేదరికం నిర్మూలన చేసి 4వ స్థానానికి ఆర్థిక వ్యవస్థను తెచ్చారన్నారు. మోడి అంటే మన దేశానికి రక్షణ, భరోసా అని కొనిడారు. మొన్న పాకిస్తాన్ ఉగ్రవాదులు పహాల్గవ్ ప్రాంతంలో మన భారతీయ స్త్రీల భర్తలను చంపేసి మోడికి చెప్పుకోండి అని చెబితే ఆపరేషన్ సింధూర్ ద్వారా కేవలం ఇద్దరు మహిళా కమెండర్స్ సహాయంతో పాక్ లోని ఉగ్ర స్టావారాలే లక్ష్యంగా 20–25 నిముషాల మధ్యలోనే ఉగ్రమూకలను మట్టుపెట్టిన ఘనత మోడికే దక్కుతుందని, పాకిస్తాన్ కే కాదు భారత్ జోలికి వస్తే ఎవరైనా మట్టిలో కలవాలసిందే అని ప్రపంచ శత్రుదేశాలను హెచ్చరించారు. బీఆర్ ఎస్ పార్టీ కి 10 ఏండ్లు అధికారం ఇస్తే కే సి అర్ నియంత పాలన వలన ఒక కుటుంబం మాత్రమే బాగుపడ్డదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే కే సిఅర్ బాటలోనే రేవంత్ రెడ్డి పాలిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్లు రేవంత్ ఇచ్చేది కాదని కేంద్రంలో ఉన్న మోడి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు ఇస్తే కాంగ్రెస్ పార్టీ దాన్ని నిరుపేదలకు కేటాయించకుండా దుర్వినియోగం చేస్తుందని అన్నారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలు, ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి మోడీ అభివృద్ధి బాటలో అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాలాజీ నాయక్, గ్రామం పెద్దఅజ్మీరా సూర్య నాయక్, పార్టీ సినియర్ నాయకులు మంగత్య నాయక్, సత్యం, ప్రధాన కార్యదర్శి నాగేందర్, కార్యదర్శి లక్పతి నాయక్, నవీన్, జమాల్, బాల, రాందాస్, రాజు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి ... ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -17:**
రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక వాతావరణంలో అధికారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, పలువురు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు.

## అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి:

ఈ సందర్భంగా బదిలీ పై పౌరసరఫరాల శాఖ సంచాలకులుగా వెళ్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన ప్రస్థానాన్ని ముజమ్మిల్ ఖాన్ వివరించారు. ఖమ్మం నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పని చేయడంలో చాలా సంతృప్తి లభిస్తుందని, వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని అన్నారు. ప్రజలకు నేరుగా క్షేత్రస్థాయిలో ఇంటారాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తనకు అవకాశం లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. హుస్నాబాద్ లో సబ్ కలెక్టర్ గా మొదటిసారి విధులకు చేరిన కొత్తలో ఒక ముసలావిడ తన దగ్గర వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్య పరిష్కారం చేయాలని కోరిందని, తాను ఇటీవలే చేరానని తన పరిధిలో రాదని చెప్పినా కలెక్టర్ కాబట్టి పరిష్కరించాలని ఆ ముసలమ్మ అడిగినప్పుడు ప్రజలకు వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మొదటిసారి గమనించానని అన్నారు. కలెక్టరేట్ వ్యవస్థ 250 సంవత్సరాల నుండి ఉందని, మనకు వ్యక్తిగతంగా ఎటువంటి గౌరవం, గుర్తింపు ఉండదని, వ్యవస్థకు ఆ గౌరవం లభిస్తుందని అన్నారు. మనం ఉన్నా లేకపోయినా వ్యవస్థ ప్రజల కోసం పని చేయాలని, వ్యక్తిగత కాంట్రిబ్యూషన్ ఒక్కటి రెండు శాతాలు మాత్రమే ఉంటాయని అన్నారు. మనం న్యాయం ప్రకారం విధులు నిర్వహిస్తే ప్రజల ముఖాలపై కనిపించే సంతోషం నుండి వచ్చే సంతృప్తి ఎక్కడా లభించిందని అన్నారు. శాంతి భద్రతలు సరిగా ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. వరదల సమయంలో కార్యాలయానికి పరిమితం కాకుండా పోలీస్ కమిషనర్ నేరుగా ప్రజలలో వెళ్లి పని చేశారని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం భారీ వరదల నేపథ్యంలో వరద సహాయక చర్యలు, సాధారణ పరిస్థితులను పునరావృతం చేయడం వంటి అంశాలలో ఉద్యోగులు సఫలీ కృతులయ్యారని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను విజయవంతంగా సకాలంలో పూర్తి చేయడం కారణంగా వరదల విపత్తుల నుంచి బయటపడ్డామని, భవిష్యత్తులో వరదలు వస్తే ఎలా ఎదుర్కోవాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నామని అన్నారు. మహిళలు అన్ని ప్రాంతాలు, మతాలు, కులాల వారిగా గత కొన్ని దశాబ్దాలుగా వివక్షకు గురయ్యారని, దానిని నివారించేందుకు మహిళలను బలోపేతం చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 50 శాతం జనాభాను విస్మరిస్తే అభివృద్ధి సాధ్యం కాదని, తన సొంత కుటుంబంలో కూడా మూడవా తరం అద్భుత స్థితిలో ఉందంటే కారణం ఒక మహిళ చదువుకోవడం మాత్రమేనని అన్నారు.




దేశం చాలా మారిందని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు బాధ్యత, పారదర్శకత పెరిగిందని, ప్రజలు నిరంతరం గమనిస్తూ మన పని తీరు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. మనం ఆశించే మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు. బాల సదనంలో పిల్లలను మన పిల్లలుగా భావించాలని అన్నారు. అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పునాది సంక్షేమ శాఖ ద్వారా వేసే అవకాశం ఉంటుందని, బాల సదనం, అంగన్ వాడి కేంద్రాలకు చేసే పని చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు. మహిళా మార్ట్, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, వరద సహాయక చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ఇలాంటి అనేక కార్యక్రమాలు విజయ వంతంగా ఖమ్మం జిల్లాలో అమలవు తున్నాయి అంటే దానికి కారణం ఇక్కడ చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, సిబ్బంది ఉండటమేనని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని అన్నారు. మనకు ఒక పని ఉంటే అధికారులు ఏ విధంగా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన






కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మనం ప్రవర్తించాలని, ఈ అంశాన్ని ఉద్యోగులంతా గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ స్థాయిలో సేవలు అందించిన ఖమ్మం జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, 12 నెలల కాలంలో తనకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధి చెందేందుకు, జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పని చేసేందుకు అధికారులను ఎప్పటికప్పుడు మోటివేట్ చేసేందుకు పదవి విరమణ పొందుతున్న సిబ్బందిను సన్మానిస్తూ ప్రస్థానం కార్యక్రమం ప్రారంభి ంచారని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ వారికి ఏ అవసరాలు ఉన్నాయి, ప్రభుత్వం పరిధిలో వాటిని ఎలా నేరవేర్చాలి అనే కోణంలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించారని అన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సజావుగా గత 11 నెలల సమయం గడిచిందని, మహిళల అభ్యున్నతి, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా శాఖపై కలెక్టర్ తనదైన ముద్ర వేశారని అన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమయంలో జరిగిన కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన ఏవీ ను ప్రదర్శించారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి , జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ......

**-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ -3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్, -జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ, -ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ**

ఖమ్మం (సూర్య బ్యూరో):

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణా దారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డుదా రులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.





# భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు - మాజీ ఎంపీ నామ

**-బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి ఫలితమే నూతన నవోదయ విద్యాలయాలు మంజూరు - మాజీ ఎంపీ నామ**

హైదరాబాద్/ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరవడం బీఆర్ఎస్ పార్టీ సాగించిన నిరంతర కృషికి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మీడియాకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు స్థాపించబోతున్నాయని, ఈ ఏడాది జూలై 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారన్నారు. వీటితో రాష్ట్రంలో జవహర్ నవోదయ విద్యాలయాల మొత్తం సంఖ్య 16కి చేరిందని తెలిపారు. తెలంగాణ నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ తరఫున గట్టిగా డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు కావాలని పార్లమెంటు వేదికగా మాట్లాడటమే కాకుండా, పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ విషయంలో కేంద్రానికి లేఖలు రాసినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి 21 నవోదయలు అవసరమన్నా, కేవలం 7 మాత్రమే మంజూరు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించేందుకు దోహద పడతాయన్నారు. గ్రామీణ యువతకు సువర్ణ అవకాశం లాంటి ఈ పాఠశాలలు వారికి నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తాయని నామ అన్నారు. ఈ విద్యా సంస్థలు కేవలం విద్యను అందించడంలోనే కాదు, గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు మెరుగైన భవిష్యత్తు దిశగా దారి వేసేలా అవుతుందని, వారి ప్రతిభను దేశస్థాయిలో వెలుగులోకి తీసుకొచ్చేలా చేస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ఈ విద్యాలయాలు, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తూ, వెనుకబడిన వర్గాలకు ఇది ఒక సువర్ణావకాశంగా నిలుస్తుందని నామ పేర్కొన్నారు.



# రేణుకా చౌదరిని ఘనంగా సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

వైరాసూర్యామేజర్ న్యూస్:-

కేంద్రమాజీమంత్రి ప్రస్తుత రాజ్య సభ సభ్యురాలు రేణుక చౌదరి ని వారి నివాసం నందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు నాయకత్వంలో వైరా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శుల్లో వైరా నుండి కట్ల రంగారావు కి అవకాశం రేణుకా చౌదరి కల్పించినందుకు కృతజ్ఞతతో పార్టీ శ్రేణులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వైరా కాంగ్రెస్ పార్టీ శ్రేణులని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కట్ల రంగారావు గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అటువంటి వ్యక్తికి నా ద్వారా పార్టీలో అవకాశం కల్పించడం మంచి శుభ సూచకమని పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా గుర్తింపు లభిస్తుందని వారి పేర్కొన్నారు. రేణుక చౌదరి ని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్ పాషా, గుత్తికొండ వీరబాబు రేచర్ల పుల్లయ్య , పాశెం. భాస్కర్, గుడిమల్ల రత్తయ్య, యామాల భాస్కర్, షేక్ రసూల్, నల్లమల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు .



# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు సూర్య న్యూస్ జూన్ 17 :

మండల పరిధి గ్రామానికి చెందిన రఘునాథ గూడెం జానపాటి. విజయరావు రాధమ్మల కుమారుడు చిరంజీవి సాయిబాబు చిరంజీవి మనీషా జానపాటి రామారావు శారద దంపతుల కుమార్తె చిరంజీవి అనూష చిరంజీవి భరత్ అదే గ్రామానికి చెందిన కొమ్ము విజయభాస్కర్ పద్మా దంపతుల కుమార్తె చిరంజీవి ప్రజ్ఞ చిరంజీవి విక్రొలాస్ రఘునాథ బంజరకు చెందిన బండి వెంకయ్య కుమారుడు చిరంజీవి గోపాల స్వామి చిరంజీవి స్వాతి ల నూతన దంపతులైన వారిని వారి గృహాలకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య వెళ్లి అట్టి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామ కృష్ణ కల్లూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్కినేని రఘు, మేకల కృష్ణ, కల్లూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, కావేటి నరసయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మాజీ సర్పంచులు అంజన్ రావు, గొల్లమండల ప్రసాద్, నందిగం ప్రసాద్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చల్లగుండ్ల వెంకటేశ్వరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బండి వెంకటి, కే లక్ష్మణరావు, బలుసు పాటి జగ్గయ్య, కళ్యాణ కిషోర్, జానపాటి రామారావు, పెద్ద వీరయ్య, పోనుగు మాటి శ్రీను, మోర్తాల పిచ్చిరెడ్డి, బానోతు. లక్ష్మణ్, జానపాటి అప్పా రావు, సలీం, ఇర్ఫాన్, సాయి, రోజు వేణు, మండల టిఆర్ఎస్ పార్టీ నాయక ులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రత్యేక భూభారతి రెవెన్యూ సదస్సు

**-తాసిల్దార్ సిహెచ్ సుధాకర్**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో భాగంగా తేదీ 05.06.2025 నాడు రుక్కి తండా గ్రామపంచాయతీ నందు రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. మరల గ్రామ ప్రజల యొక్క విజ్ఞప్తి మేరకు కొండాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల కోమినేపల్లి ,రుక్కి తండా, రాయి గూడెం, గోవింద్ రాల. బండిపాడు,కొండాయిగూడెం పరిధిలో గల రైతులందరూ ది 19. 06. 2025 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కోమినేపల్లి గ్రామపంచాయతీ నందు రెవిన్యూ సదస్సు నిర్వహిం చడం జరుగుతున్నది కావున కొండాయగూడెం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి రైతులందరూ తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియచేయునది. అంతకుమునుపు దరఖాస్తు చేసిన వారు 19.06.2025 నాడు రసీదును పొందగలరు.



# మధిర బస్టాండ్‌కు మహర్దశ

**-10 కోట్లతో మధిర బస్ స్టేషన్ ఆధునీకరణ**
**-నేడు నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**
**- 10 నూతన బస్సులను ప్రారంభించనున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మధిర బస్ స్టేషన్ ఆధునీకరణ కోసం తెలంగాణ ఆర్టీసీ బోర్డు 10కోట్ల రూపాయలు మంజూరు చేసిన విషయం విధితమే. మధిర సుందరీకరణ లో భాగంగా మధిర ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకరించాలనే ఆలోచనతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధిర ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసింది.నియోజకవర్గ కేంద్రమైన మధిర పట్టణంలో 1984 ఏప్రిల్ 25న మధిర బస్టాండ్ నిర్మాణానికి ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న బస్టాండ్1990 అక్టోబర్ 26న ఆనాటి రవాణా శాఖ మంత్రి మొక్కపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. తెలంగాణ, ఏపీ సరిహద్దుగా ఉన్న మధిర నియోజకవర్గం వ్యవసాయ, వాణిజ్య వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్నది. ఇరు రాష్ట్రాల ప్రజలు ఈ నియోజకవర్గము నుండి రాకపోకలు కొనసాగిస్తుంటారు. కేవలం 6 ప్లాట్ఫామ్ నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ ను ఆధునికరించాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ బస్టాండ్ ఆధునీకరణానికి 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ 10 కోట్ల నిధులతో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ను తొలగించి దాని స్థానంలో రెండు ఎకరాలలో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మొదటి అంతస్తు, మరియు ప్రహరీ గోడ సిమెంట్ రోడ్లతోపాటు ఆర్. ఓ ప్లాంట్ నిర్మాణం చేయతలపెట్టి ఈరోజు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు. నూతనంగా మధిర డిపో నుండి వేరువేరు ప్రాంతాలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, విశిష్ఠ అతిథులుగా వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, లోక్సభ ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి టీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ తదితరులు పాల్గొనున్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటలో అక్షరాభ్యాసం

**వైరా టౌన్ సూర్య న్యూస్ (జూన్ 17):-**



అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈనెల 11 నుంచి 17 వరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం పేరుతో ఒక్కోరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది.ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హత ఉన్న పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా ప్రణాళికలు చేసింది. అందులో భాగంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలో వెలుగు కార్యాలయం ప్రక్కనే ఉన్న అంగనవాడి-4 కేంద్రం టీచర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో నూతనంగా చేరిన చిన్నారులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి చేతుల మీదుగా సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట ప్రతి అంగన్వాడి కేంద్రంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కుమారి,తల్లులు,గర్భిణీలు గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**- సామూహిక అక్షరాభ్యాసం నిర్వహణ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా మంగళ వారం నాడు సిడిపిఓ ఎస్కే మెహ రున్నీసా బేగం ఆధ్వ ర్యంలో గంగారం శ్రీ అంగన్వాడీ సెంటర్ నందు పిల్లలు అంగన్వాడీ లు ర్యాలీ నీ నిర్వహించి పదిమంది పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించి తల్లులకు పోషకాహారం గురించి మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ ఆవశ్యకత గురించి తల్లులకు వివరించి ఎగ్ బిర్యానీ చేసి తల్లులకు పిల్లలకు పోషకాహారం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం సాంబశివరావు స్కూల్ టీచర్ ప్రమీల సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం అంగన్వాడీ టీచర్లు బిసకినా బేగం కృష్ణకుమారి సౌభాగ్యవతి గంగాభవాని ఆయా ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రసాద్ తల్లులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఉత్సహాంగా "అమ్మ మాట - అంగన్వాడీ బాట"

**-హాజరైన డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత**
**-25మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన సీడబ్ల్యూఓ**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని రైతు వేదికలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కూసుమంచి మండల స్థాయిలో మంగళవారం"అమ్మ మాట - అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత, ప్రారంభించారు. అనంతరం 25మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు యూనిఫాంలు, పలకలు, బలపాలు అందజేశారు. చిన్నారులు అనేక రకాల వేషధారణలతో అకట్టుకున్నారు. ప్రీ స్కూల్ కార్నర్స్, ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ఆటపాటలతో సరదాగా గడిపారు. డీడబ్ల్యూఓ, సీడీపీవో చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి, వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు బిర్యానీతో భోజనం పెట్టారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ స్కూల్స్ పిల్లల అభివృద్ధి క్షేత్రాలుగా తీర్చిదిద్దబడుతున్నాయని అన్నారు. కావునా తల్లిదండ్రులు తమ పిల్లలందర్ని కూడా అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల మేధో వికాసం గురించి అంగన్ వాడీ లో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో కలిగే అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, ఉమా, పుష్పాలత, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరితా, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శరవేగంగా వింగ్ వాల్ మరమ్మత్తుల పనులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పెనుబల్లి మండలం కొండ్రుపాడు వద్ద నాగార్జున సాగర్ 21వ ప్రధాన కాలువ సంబంధించిన ఎస్ క్యాప్ వంతెనకు నీటిపారుదల శాఖ అధికారులు మరమ త్తులు చేపట్టారు. గతంలో కురిసిన వర్షాలకు వంతెన వింగ్ వాల్ కూలిపోయింది. సోమవారం నుండి వింగ్వాల్ మరమ్మత్తుల పనులను శరవేగంగా కొనసాగి స్తున్నారు. రూ.17 లక్షల ఆపరేషన్ మెయింటినెన్స్ నిధులతో వింగ్ వాల్ పనులు ప్రారంభించామని 4, 5 రోజుల్లో పనులు పూర్తి అవుతుందని ఐబి జె ఈ కిరణ్ తెలిపారు. ఐబి డిఈ రామారావు, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి మరమ్మత్తును పనులను పరిశీలించారు.




# 19న మండల స్థాయి క్రీడలకు క్రీడాకారుల ఎంపిక

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ఈనెల 19న మండల స్థాయి క్రీడలకు క్రీడాకా రుల ఎంపిక మం డలంలోని జానకీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగు తరగతిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు తమ అడ్మిషన్స్ లో స్పోర్ట్స్ స్కూల్ కు ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నట్లయితే అట్టి వారి వివరాలను పంపాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది

## -రెండు నెలలుగా పెండింగ్‌లో కార్మికుల వేతనాలు

## -వెంటనే కార్మికులకు జీతాలు ఇవ్వాలని గోపాల్ రావు డిమాండ్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**

గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు ఆరోపించారు. మంగళ వారం జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్మిక ులతో ఎంపీడీవో కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం తమకు వేతనాలు ఇవ్వాలని నిరసన తెలిపారు. గోపాల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వేతనాలు సకాలంలో అందకపోవడంతో వారి కుటుంబాలు గడిచే పరిస్థితులు లేవన్నారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు అరకొరగా ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానంగా ప్రతి నెల జమ చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేసారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను అందజేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని



రద్దు చేయాలని గోపాలరావు డిమాండ్ చేసారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని,పెన్షన్, ఇన్సూరెన్స్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీఓ తులసీరామ్ కు గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందచేసారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాగు,ప్రధాన కార్యదర్శి ధనవంతురావు, గౌరవాధ్యక్షులు తంబర్ల లక్ష్మి, ఈరు, ఉపాధ్యక్షులు శిరంశెట్టి వినోద్, సహాయ కార్యదర్శి ఈరియా, కోశాధికారి విజయ, రజిని, మురళి,రాంబాబు, వంశీ, సుజాత,సేవ్యా పాల్గొన్నారు.

# చెంతకు పౌర సేవలు...

## - గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోండి, -ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా మనకు కావాల్సిన పలు ధ్రువపత్రాలను ప్రజల చెంతనే పౌర సేవలను ఏర్పాటు చేసినట్లు తొట్టిపంపు పంచాయితీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి అన్నారు. మంగళవారం తొట్టి పంపు పంచాయితీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పౌర సేవలకు సంబంధించిన ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు అన్ని రకాల పౌర సేవలకు సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో తీసుకురావాలని సదుద్దే శంతో ప్రభుత్వం ధర్తి అబ జాతీయ గ్రామ్ ఉత్కర్షబియన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, ఈ గ్రామ సభలో ఆధార్ నమోదు, సవరణలు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా కార్డు నమోదు, కిసాన్ క్రెడిట్ కార్డ్, జన్ధన్ అకౌంట్ ఓపెనింగ్, కుల ధ్రువీకరణ పత్రాలు, కిసాన్ సమాన్ నిధి యోజన రిజిస్ట్రేషన్,సవరణ, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ఓటర్ ఐడి నమోదు, మార్పులు, ఎఫ్ఆర్ఏ పట్టాలు, రేషన్ కార్డు సంబంధిత సేవలు ఉపాధి హామీ నమోదు కు సంబంధించిన ఆన్లైన్




సేవలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇన్ని రకాల సేవలు ఒకే చోట ఏర్పాటు చేశామని, ఈ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్ రావు, పలు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఎదగాలి అంటే కష్టపడి చదవాలి

## - చదువుతో పాటు ఆటపాటలు ఉండాలి

## - కొమ్ముగూడెం ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

## - సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, చదువు ఒక్కటే కాకుండా క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి అన్నారు.సత్తుపల్లి మండలంలోని కొమ్ముగూడెం మండల పరిషత్ పాఠశాలలో 41 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ తల్లిదండ్రులు పాఠశాలలకు పంపించాలన్నారు. విద్యతోనే వికాసం కలుగుతుందని, ఈ విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు



గుర్తెరగాలి అన్నారు. అనంతరం ఆమె పిల్లలతో చిన్న చిన్న ఆరోగ్య సలహాలు చెప్తూ చదువు విలువ గురించి, పర్యావరణ పరిరక్షణకై మొక్కలు వేయాలని చెప్పి పాఠశాల ఆవరణలో పిల్లలతో కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్ మధు, యం. ఇ.ఓ శ్రీ ఎన్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రిగా మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుంచారు

## -బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా రమేష్

## -నర్సాపురంలో వికసిత భరత్ సంకల్ప సభ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

దేశంలో బిజెపి పార్టీ మూడవసారి అధికా రంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో వికసిత భారత్ సంకల్ప సభ ను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని, ప్రధానమంత్రిగా ఆయన దేశ ప్రజలకు సుపరిపాలనను అందించారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ దేశంలో కొత్త జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ ల ఆధునీకరణ, ఆత్మనిర్భర భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన,పీఎం కిసాన్ సమాన్ నిధి, డిజిటల్ ఇండియా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మేక్ ఇన్ ఇండియా వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేసి దేశాన్ని ముందుంచారని తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, యువ మోర్చా అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గుగులోత్ బాబులాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్యా చరణ్ పాల్గొన్నారు.

# రైతు భరోసాతో పెట్టుబడి సాయం అందించిన కాంగ్రెస్

## -కృతజ్ఞతలు తెలిపిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్ కుమార్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**



తెలంగాణ రాష్ట్ర రైతులకు ఖరీఫ్ పంటల పెట్టుబడి సాయంగా వారి ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసి కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి గా మరోసారి రుజువైందని జూలూ రుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కం చర్ల హరీష్ కుమార్ పేర్కొ న్నారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన గంటల వ్యవధిలోనే రెండు ఎకరాల లోపు రైతులకు వారి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అయ్యాయని,మంగళవారం మూడు ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసారని తెలిపారు.ఎకరానికి రూ.6 వేల చొప్పున మొత్తం 1,551.89 కోట్లు విడుదల చేయడం జరిగిందని, తద్వారా 10.45 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. మిగతా రైతులకు ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా నిధులు జమ అవుతాయన్నారు. తమ ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కావడంతో మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. పంటలకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి మండల రైతాంగం తరపున కంచర్ల హరీష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

**-30 నెలల దాటిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి**

**- ఏ సి డి పి ఓ.జె. రత్నకుమారి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసాన్ని చేయించిన ఏసిడిపిఓ.మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్స్ ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఏ సి డి పి ఓ.జె. రత్నకుమారి 13 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...30 నెలలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తెలియజేశారు.అంగన్వాడి లో ఆహారంతో పాటు... అక్షరాలు నేర్పిస్తారని అన్నారు.అంగన్వాడికి అర్హులైన పిల్లలను తల్లిదండ్రులు తప్పకుండా పంపించాలని సూచించారు .ఆహారము, ఆటపాటల్తోపాటు, విద్యాబుద్ధులు నేర్పిస్తారని చెప్పారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్.కే.లక్ష్మి కుమారి,అంగన్వాడి టీచర్స్ కల్పన,జయలక్ష్మి, ఉమారాణి,ఉమ, నాగమణి, కళావతి,పిల్లల తల్లిదండ్రులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

**-30 నెలల దాటిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి**

**- ఏ సి డి పి ఓ.జె. రత్నకుమారి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసాన్ని చేయించిన ఏసిడిపిఓ.మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్స్ ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఏ సి డి పి ఓ.జె. రత్నకుమారి 13 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...30 నెలలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తెలియజేశారు.అంగన్వాడి లో ఆహారంతో పాటు... అక్షరాలు నేర్పిస్తారని అన్నారు.అంగన్వాడికి అర్హులైన పిల్లలను తల్లిదండ్రులు తప్పకుండా పంపించాలని సూచించారు.ఆహారము, ఆటపాటల్తోపాటు, విద్యాబుద్ధులు నేర్పిస్తారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్.కే.లక్ష్మి కుమారి,అంగన్వాడి టీచర్స్ కల్పన,జయలక్ష్మి, ఉమారాణి,ఉమ, నాగమణి,కళావతి,పిల్లల తల్లిదండ్రులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశాన్ని జయప్రదం చేయండి

**-కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఈనెల 22 ఆదివారం నాడు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సమావేశం ఖమ్మం బైపాస్ రోడ్ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో కురుమ యాదవుల సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికను అనుసరించి సన్నాహక సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి జిల్లాలోని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, యాదవ కురుమ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు, గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈనెల 22 న ఖమ్మం బైపాస్ రోడ్ లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఆవిష్కరణ అనంతరం మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కురుమ యాదవులు కీలక పాత్ర వహించారని, అయినా రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదని తెలంగాణలో బీసీలలో అధిక శాతం ఉన్న యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, కురుమ యాదవులకు ప్రాధాన్యత కల్పించేవారని, అంతేకాకుండా కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం పాడివృత్తిని



ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, ఎన్ .సి.డి.సి,ఎస్.ఆర్.డి.పి స్కీములను పునరుద్ధరించి రుణం పెంచాలని, తదితర డిమాండ్లతో భవిష్యత్తులో ప్రభుత్వాలను అడిగే క్రమంలో భవిష్యత్ ప్రణాళికను అనుసరించి జరిగే సమావేశం లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్, గూడె భద్రయ్య, జొన్న బోయిన పాపయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, మల్లె బోయిన ఉపేందర్ బట్ట కోటేశ్వరరావు, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్ తెల్లబోయిన రమణ, తోటేటి లింగరాజు వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు, పెద్ది బోయిన నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వానాకాలం-2025

# రైతుల ఖాతాల్లో జమ

**- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతు భరోసా వానాకాలం 2025 లో భాగంగా రైతుల ఖాతాల్లో సోమవారం నుండి నేరుగా జమచేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమచేయనున్నట్లు వ్యవసాయ అధికారి అన్నారు. సోమవారం మొదటి రోజున 2 లక్షల 13 వేల 932 మంది రైతులకు 123 కోట్ల 38 లక్షల 40 వేల 175 రూపాయలు, రెండో రోజు మంగళవారం 3 ఎకరాల వరకు భూమి గల 46 వేల 859 మంది రైతులకు మొత్తం 70 కోట్ల 6 లక్షల 57 వేల 468 రూపాయలను, ఇప్పటివరకు 2 లక్షల 60 వేల 791 మంది రైతులకు 193 కోట్ల 44 లక్షల 97 వేల 643 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమచేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. 5 జూన్, 2025 నాటికి పట్టాదారు పాస్ పుస్తకం పొందిన, డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ఫెయిల్ అయిన రైతు సోదరులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, ఖాతా నెంబర్ ను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రి ఆదేశాలతో శరవేగంగా విద్యుత్ పనులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో విద్యుత్ సమస్యలు యుద్ధప్రాతిపధికన పరిష్కరించారు.ఇటీవల మండలం లోని మంగాపురంతండా గ్రామానికి వచ్చిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి స్థానికులు విద్యుత్ సమస్యలను వివరించారు.స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో విద్యుత్ పనులు ప్రారంభించారు.కిందకు వేలాడుతున్న 38 తీగలను పైకి గుంజటం,పక్కకు ఒరిగిన స్థంభాలను సరి చేయటం,కొత్తగా స్థంభాలకు వైర్ ను లాగటం లాంటి తదితర పనులను శర వేగంగా చేపట్టారు.ఈ సందర్భంగా చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ...తమ సమస్యల ను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన శీనివాసరెడి వెంటనే పనులు చేయించినందుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిత్యా, సొసైటీ డైరెక్టర్ కోటేశ్వరరావు మాజీ ఉపసర్పంచి ధర్మ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ విద్యుత్ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందుకీ. శే. లు బోనగిరి సూర్యప్రకాష్ రావు జ్ఞాపకార్థం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో మంగళవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి కీ. శే. లు బోనగిరి సూర్యప్రకాష్ రావు కుటుంభ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, బోనగిరి సూర్యప్రకాష్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 18 జూన్ 2025

# పెన్షనర్లకు ఆశనిపాతం కేంద్రచట్టం

## -ఎస్జిపిఏటినేత పరిశ పుల్లయ్య

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)బీ**




2025 మార్చి నెలలో పార్లమెంట్ ఆమోదం పొందిన చట్టం పెన్షనర్ల పాలిట ఆశనిపాతంగా మారనున్నదని, అట్టి చట్టానికి వ్యతిరేకంగా గళమెత్తాలనిరాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లను కోరారు.మంగళవారం కృషిభవన్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్పిఎఫ్)పిలుపు మేరకు సంతకాలు సేకరించాలని, తద్వారా మాత్రమే చట్టం రద్దు సాధిస్తామని దానికి పెన్షనర్లు అందరు కలసి రావాలని కోరారు.పెన్షనర్లకు డి. ఆర్.నగదు పూర్వకంగా చెల్లించాలని, ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, నగదు రహిత వైద్య విధానం సత్వరం అమలులోకి తేవాలని, వెల్నెస్ సెంటర్ ప్రత్యేకంగా నూతన భవనం నిర్మించాలని, ప్రత్యేకంగా ల్యాబ్ తోపాటు మందులు అందుబాటులో ఉంచి మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.సమావేశం అహమ్మ దాబాద్ విమాన ప్రమాద మృతులకు,శాసనసభ్యులు మాగంటిగ ోపినాథ్, వైరా మాజి శాసనసభ్యులు బాణోతు మదన్ లాల్,ఇటీవల మరణించిన పెన్షనర్లు వైరామకృష్ణ, మట్టపల్లినరసింహారావు, దండా హరినాథ్ తదితరులకు సంతాపం ప్రకటించింది.సమావేశంలో ప్రధానక ార్యదర్శి రాయలరవికుమార్ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ పెన్షనర్లు ఐక్యం కావాలని కోరారు. సమావేశంలో ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, సహ అధ్యక్షులు భాస్కరాచారి, మేరిఏసుపాదం, లక్ష్మి సుజాత, కృష్ణకుమారి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ వీరభద్రరావు, ప్రసాదరావు, శ్రీనివాసరావు, ప్రకాష్, రామనాథం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

## - మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని 33 ప్రాథమిక పాఠశాలలోని 790 మంది విద్యార్థులకు 2,890 నోట్ బుక్స్ ను వివిధ పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం ఉచితంగా నోటు బుక్స్ ను తొలిసారిగా పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల పరిసరాలు, మధ్యాహ్న భోజనంలో ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతల రవి, గుగులోతు రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన భూ భారతి గ్రామ సభలు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

భూ సమస్యలను గ్రామ సభల లో వచ్చిన అర్జీలను పరిష్కారం చేసే దిశగా ఈనెల 3నుండి 17తారీఖు వరకు నిర్వహించిన గ్రామ సభలు మంగళవారం తో ముగిశాయి.3న ప్రారంభించి పల్లిపాడు గ్రామ సభ తో ముగిశాయి.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "భూ భారతి " చట్టం ద్వారా గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించ్చుకొనుటకై గ్రం సభలో వచ్చిన అర్జీలను పరిశీలించి పట్టా పాస్ పుస్తకాలు అందించనున్నారు.11రోజులుగా నిర్వహించిన గ్రామ సభలు రెండు భాగాలు గా ఏర్పడి అర్జీలు స్వీకరించారు.రెవిన్యూ సిబ్బంది డి టి రాము,ఆర్ ఐ లు అశోక్ కుమార్,రమేష్,సిబ్బంది,అనిఫ్, వెంకటకృష్ణ,జ్యోతి,నాగుల మీరా దరఖాస్తులను ఆన్లైన్ చేసి సర్వే నెంబర్స్ తేడా, సాధా అగ్రిమెంట్ తో కొనుగోలు చేసిన వాటిని తదుపరి పరిశీలించి కోటి ఆశలతో వున్న రైతాంగానికి పాస్ పుస్తకాలు అందించనున్నారు.

# వైరాలో పార్టీ సంస్థాగత నిర్మాణం కాంగ్రెస్ నాయకులు దృష్టి

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సంస్థ గతంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చేపట్టిన చర్యల్లో భాగంగా మంగళవారం స్థానిక వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు.18 వ వార్డులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాముల అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ పార్టీ పటిష్టంగా బలపడాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో రకంగా అందుతున్నాయని వాటిని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని స్థానిక నాయకులను కోరారు. అనంతరం సంస్థాగత నిర్మాణంలో భాగంగా వార్డు అధ్యక్ష ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్, పొదిల హరినాథ్, దార్న రాజశేఖర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 17 :**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ ప్రధమ సంవత్సరం లో ప్రవేశానికి ఆగస్టు 13 వ తేదీ వరకు గడువు కలదని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఇంటర్మీడియట్ పాలిటెక్నిక్ డిప్లొమా ఐటిఐ పాస్ అయినవారు సంబంధిత సర్టిఫికెట్లతో దగ్గర లోని మీసేవ లో కానీ %యూ% ఆన్లైన్ లో కానీ ఆగస్టు 13వ తారీఖు లోగా దరఖాస్తు చేసుకోవాలి అని మధిర స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం. ఇందిర తెలియచేసారు, అలాగే డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదివే విద్యార్థులు కూడా ఆగస్టు 13 వ తారీఖులోగా ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు అలాగేతృతీయ సంవత్సరం 6 వ సెమిస్టరు పరీక్షలు ఈ నెల 20 వ తేది నుంచి జరుగుతాయాని తెలిపారు పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర (094) సెల్ నెంబర్ 7382929694 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# గజమాలతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి ఘన సన్మానం

## – సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

కేంద్ర మాజీ మంత్రి,ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరిని వారి నివాసంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు నాయకత్వంలో వైరా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి శాలువా కప్పి,గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిల్లో వైరా నుండి కట్ల రంగారావుకి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆమె పార్టీ శ్రేణులని ఉద్దేశించి కట్ల రంగారావు గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అటువంటి వ్యక్తికి నా ద్వారా పార్టీలో అవకాశం కల్పించడం మంచి శుభ సూచకమని పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా గుర్తింపు లభిస్తుందని వారి పేర్కొన్నారు. రేణుక చౌదరిని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్ పాషా, గుత్తికొండ వీరబాబు రేచర్ల పుల్లయ్య , పాణెం. భాస్కర్, గుడిమల్ల రత్తయ్య, యామాల భాస్కర్, షేక్ రసూల్, నల్లమల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్టాకు శుభాకాంక్షలు తెలిపిన పలు కాంగ్రెస్ నాయకులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ టీపీసీసీ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సీనియర్ నాయకులు బండి సత్యనారాయణ రెడ్డి మరియు తిరుమల రెడ్డి ఎమ్మెల్యే రాగమయి ని కలుసుకొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

# రావినూతలలో అమ్మ మాట... అంగన్వాడీ బాట

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్)**



మండల పరిధిలోని రావినూతల-4వ (స్టేషన్ బోనకల్) అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ శివ నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో మంగ ళవారం అమ్మ మాట...అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన అంగన్వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం అమ్మమాట... అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రంగారావు, అంగన్వాడీ టీచర్లు శివ నాగేంద్రమ్మ, సిహెచ్ ఉష ఆలిస్, బి ఉష, ఆయా పార్వతి, గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 18 జూన్ 2025

# రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులందరూ అప్లై చేసుకోవాలి



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండలం పరిధిలోని రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులందరూ అప్లై చేసుకోవాలిని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. సరిత అన్నారు. 05.06. 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టుకోవడానికి అవసరమైన పత్రాలు: 1.పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయినా జిరాక్స్ 2.ఆధార్ కార్డు జిరాక్స్3.బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ దరఖాస్తు ఫారం నింపి ఈ జిరాక్స్ మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వగలరని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను.. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల నాయకులతో కలిపి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మొత్తం 12 మంది లబ్ధిదారులకు రూ 4,98,500 చెక్కులు ఇవ్వగా... ఈ సందర్భంగా లబ్ధిదారులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు కు..కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమోలు కృష్ణారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.బాబురావు, తలపురెడ్డి నాగిరెడ్డి, మీడియా చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, పసుపులేటి వెంకటనారాయణ,దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ అనిల్ కుమార్, ఎస్ కే భాష,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అనాథ శవానికి అంత్యయ క్రియలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో మంగళవారంభిక్షాటన చేస్తూ 70 ఏళ్ల కురువృద్ధుడు మృతి చెందాడు.స్థానికులు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు కు మృతి విషయం సమాచారం ఇచ్చారు. చారిటబుల్ ట్రస్ట్ బృందం ఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి ప్రకాష్ నగర్ వైకుంఠ దామంలో వారి స్వంత ఖర్చులు వెచ్చించి ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించారు.అంత్యక్రియలు నిర్వహించిన వారిలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక,వి .వేణు,కె .సైదులు,సీతారాములు, కె.కాశయ్య, పడిశాల వీరస్వామి, గట్టి కొండ చుక్కయ్య ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ సత్తా చాటాలి

**-గ్రామ సమస్యలపై పోరాటాలు చేయండి-**

**-మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,**




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కసరత్తు ప్రారంభించిందని అతి త్వరలో ఎన్నికలు నిర్వహించే సూచనలు కనిపిస్తున్నాయని కార్యకర్తలు నాయకులు గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు నిర్వహించాలని స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ సత్తా చాటాలని పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల హామీలో అమలుపరుస్తానన్న ఆరు గ్యారెంటీల అమలు కొరకు,గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి పనిచేయాలని అన్నారు. పోరాటాలు చేయకుండా ఏమీ సాధించలేమని వర్గ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. క్షేత్రస్థాయిలో వర్గ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్ లో జమ చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. జూలై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, మండల కమిటీ సభ్యులు సగుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ లాల, దూదిగం బసవయ్య, జార్జి టెన్నిషన్, నాగులవంచ వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించిన టీటీడీ అధికారులు

**-అభివృద్ధి పనుల ప్రతిపాధన కోసం పరిశీలన**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటీవలే కూసుమంచి మండలానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి గురించి చర్చించారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టీటీడీ పాలక అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మంత్రి రిక్వెస్ట్ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం స్పందించింది. ఖమ్మం జిల్లాలో పలు దేవాలయాలను పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు టీటీడీ ఆదేశించింది. వారి ఆదేశాల మేరకు టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ ఎం. నాగభూషణం ఏఈ జగన్మోహన్ రావు ఖమ్మం జిల్లాలోని కొన్ని దేవాలయాల అభివృద్ధికి పనులను గుర్తించే విషయమై మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగానే జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించి అభివృద్ధికి కావాల్సిన పనుల వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. గుట్ట ప్రాంతం, దేవాలయం ప్రాంగణం, మెట్లు, ఎగువ, దిగువ ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ, కాంగ్రెస్ నాయకుడు పెండ్ర అంజయ్య, అర్చకులు చిలకమర్రి స్వామినాథ్, జూనియర్ అసిస్టెంట్ మురళీ దేవాలయం విశిష్టత గురించి అధికారులకు వివరించారు.

**దేవాలయం అభివృద్ధి సహాకరిస్తాం: డీఈ**

జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించిన డీఈ ఎం. నాగభూషణం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఉంటుందన్నారు. దేవాలయం అభివృద్ధి కావాల్సిన పనులను గుర్తించి మాకు సమాచారం మెయిల్ ద్వారా అందించాలని కోరారు. పనుల ప్రాముఖ్యతను భట్టి టీటీడీకి ప్రతిపాధనలు చేస్తామని హామి ఇచ్చారు.

**అధికారులకు ఘనంగా స్వాగతం పలికిన అధికారులు, నాయకులు..**

దేవాలయం పరిశీలనకు తిరుపతి నుంచి వచ్చిన అధికారులను స్థానిక అధికారులు, అర్చకులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధికారులను ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ, కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య ఘనంగా సన్మానించారు.

# జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ తనదైన ప్రత్యేకతను చాటారు

**- తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం సూర్య బ్యూరో :**

జిల్లా కలెక్టర్ గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ ను ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)-** గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రతి అధికారి వాహనంలో లైఫ్ జాకెట్లు,టార్చి లైటు, తాడు, హ్యాండ్ మైకు, అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న మూడు నెలల వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు గేట్లు ఎత్తు సమయంలో ప్రభావిత ప్రాంతాలకు ముందస్తుగా తెలియజేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య శాఖ 108



అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు తెలిపారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. అన్ని లో లెవెల్ బ్రిడ్జిలు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ ధర్తీధన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులకు ఆధార్ కార్డ్ నమోదులు నవీకరణలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ జారీ, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు తెరవడం, పీఎం -కిసాన్ యోజన నమోదులు, పెన్షన్ పథకాల నమోదులు, స్కాలర్షిప్‌లు, బీమా పథకాలు, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి కార్యక్రమాల నమోదు వంటి కీలకమైన ప్రభుత్వ సేవలను పొందేందుకు గ్రామం, నివాస శిబిరాలను 15 రోజులపాటు నిర్వహించాలన్నారు. ఈ శిబిరాల ద్వారా అర్హత కలిగిన ఏ ఒక్క గిరిజన కుటుంబాన్ని వదిలిపెట్టకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కేటీపీయస్,యన్.యమ్.డీ.సీ ప్లాంట్ పునరుద్దరణకు కృషి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచలోని కేటీపీయస్ 800 మెగావాట్ల నూతన ప్లాంట్ కు,యన్.యమ్.డీ.సీ ప్లాంట్ పునరుద్దరణకు రెండు ప్లాంట్ ను ప్రారంభించుటకు తన వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ ఆమే నివాసంలో ఐఎన్ టియూసి తెలుగు ఉమ్మడి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్ అధ్యక్షతన ఆమేను కలిసి వినతిపత్రం అందచేసారు. పాల్వంచను మరలా పారిశ్రామిక ప్రాంతం గా అభివృద్ధి చెందాలంటే రెండు ముఖ్యమైన ప్లాంట్ల ఇటు కేటీపీయస్,యన్.యమ్.డీ.సీ లను ప్రారంభించాలని కోరారు. రేణుకా చౌదరి స్పందిస్తూ వెంటనే యన్.యమ్.డీ.సీ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ముఖర్జీ చరవాణిలో యన్.యమ్.డీ.సీ స్పాంజ్ ఐరన్ యూనిట్ ను పునః ప్రారంభించాలని కోరారు..రెండు ప్లాంట్స్ ను ప్రారంభించుట కు కృషి చేస్తున్నానని త్వరలో అవి నెరవేరుతాయని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఐఎన్ టియూసి పాల్వంచ అధ్యక్షుడు బాలు నాయక్,ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు,నరేష్ లు వున్నారు. ముందుగా రేణుకా చౌదరి కి బొకే అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఒలింపిక్ డే రన్ టి షర్టులు ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు జితేశ్ వి పాటిల్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీ అంతర్జాతీయ ఒలింపిక్ దే సందర్భంగా జిల్లాలో జరుగు ఒలింపిక్ డే రన్ టి షర్టులను జిల్లా కలెక్టరు జితేశ్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ ఒలింపిక్ క్రీడలలో దేశం తరపున ఫల్గుని పతకం గెలుపొందడం క్రీడాకారుని అంతిమ లక్ష్యం అని అటువంటి ఒలింపిక్ క్రీడల ప్రధాన్యతను ఒలింపిక్ డే రన్ నిర్వహణ ద్వారా జిల్లాలో బాలబాలికలను క్రీడల వైపు ప్రోత్సహించాలని నిర్వాహుకులను కొరారు.అనంతరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ సాబీర్ పాషా మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ పాల్వంచ ,స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నుండి కొత్తగుడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒలింపిక్ క్రీడాజ్యోతి ని వెలిగించి ఒలింపిక్ డే రన్ ప్రారంభిస్తారని, 19 వతేది అశ్వారావుపేట,20 వతేది భద్రాచల,21 వతేదీ మణుగూరు,22 వతేది ఇల్లందు ,23వ తేదీ కొత్తగుడెంలో ముగిస్తుందని తెలిపారు.జిల్లా క్రీడల అధికారి ఎం.పరమధామరెడ్డి మాట్లడుతూ ఈ ఒలింపిక్ రన్ నిర్వహణలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రములో జిల్లా ఒలింపిక్ దే రన్ వర్కింగ్ ప్రెశిడెంట్ వై.వెంకటేశ్వర్లు ,చైర్మన్ కె.మహిధర్ ,ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీధర్ ,జాయంట్ సెక్రటరి పి.నాగేందర్ ,జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్ మంజులాల్ ,కార్యదర్శి నాగలక్ష్మి ,జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరి వాసిరెడ్డి నరేశ్, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్విని పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయండి

### గురుకుల కార్యదర్శి బి. షఫీవుల్లాను కలిసిన యాకూబ్ పాషా

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్రంలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా మైనారిటీ గురుకులాల కార్యదర్శి బి.షఫీవుల్లాను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో సుమారు 10,000 మంది విద్యార్థులు ప్రతి ఏటా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి బయటికి వెళ్తున్నారని, మైనారిటీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు లేనందున అనేక మంది విద్యార్థులు గత ఐదేళ్లుగా ఇంటర్ తర్వాత చదువులతోనే స్వస్తి పలుకుతున్నారన్నారు.యస్సీ, యస్టీ, బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 79 గురుకుల డిగ్రీ కళాశాలలున్నాయని, మైనారిటీలకు మాత్రం ఒక్క కళాశాల కూడా లేదన్నారు. దీని కారణంగా గురుకులాలో ఇంటర్ వరకు చదివిన విధ్యార్దులు ఉన్నత విధ్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కావున బాల, బాలికల కొరకు వేర్వేరుగా ఉమ్మడి జిల్లాలలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. స్పందించిన గురుకులాల కార్యదర్శి



విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లీం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి.ఫారూఖ్,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నాయకులు నాగశీతారాములను కలిసిన దమ్మపేట యాదవ సంఘం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగ శీతారాములను మంగళవారం దమ్మపేట మండల యాదవ సంఘం నాయకులు సుజాతనగర్‌లోని నాగ సీతారాములు ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములను కలిసిన వారిలో మండల యాదవ సంఘం నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాదయ్య), న్యాయవాది గోళ్ళ భవానీ కృష్ణ, ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, మారు బోయిన హరిబాబు, పాకనాటి శ్రీనివాసరావు, జోను బోయిన శ్రీనివాసరావు, నూనె శ్రీనివాస్, చక్రాల మల్లేశ్వరరావు, ఎర్ర గొర్ల రాంబాబు, గోతం సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 20 న ఆలయంలో బహిరంగవేలం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని పాత పాల్వంచలో వెలసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 20తేదీన ఉదయం 9.00 గంటల నుండి చింతల చెరువు ఆయకట్టు మాగాణి భూమి సర్వే నెం. 52, 69 మింబుమలె 2.30 ఎకరములు గల దానిని వర్షకాలం పంట సేద్యము చేసుకొనుటకు బహిరంగవేలము ద్వారా నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు.ఆసక్తి గల రైతులు వేలంపాటలో పాల్గొనుటకు ముందుగా రూ. 5000/- లు డిపాజిట్టుగా చెల్లించి తదుపరి పాటలో పాల్గొనవలెను. పై కార్యక్రమము దేవస్థానంలో నిర్వహించబడునని తెలిపారు.

## ఎల్‌వి రెడ్డి పాపకొల్లు యువసేన ఆధ్వర్యంలో బిచ్చా కుటుంబానికి ఆర్థిక చేయూత



జూలూరుపాడు, సూర్య(సూర్య మేజర్) – మండలంలోని పాపకొల్లు గ్రామ ఎల్ వి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో భీమ్లా తండాకు చెందిన బానోత్ బిచ్చా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసారు. బానోత్ బిచ్చ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఎల్‌వి రెడ్డి యువసేన నాయకులు వెళ్లి బిచ్చా నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యం కల్పించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ రాథోడ్, జూలూరుపాడు మండల యువజన నాయకుడు మద్దిశెట్టి వంశీ, మాజీ ఉపసర్పంచ్ నిమ్మటూరి కనకయ్య, భూక్య బ్రము నాయక్, ఎన్ ఆదినారాయణ, కుదురుపాక సోమయ్య, ధర్మరాజుల సత్యనారాయణ, రామారావు, పుల్లారావు, బాదావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డివైజిఎం మోహన్ రావుని సన్మానించిన ఏరియా టీబీజీకేఎస్ బృందం



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా నుండి ట్రాన్స్ఫర్‌పై కొత్తగూడెం ఏరియా డివైజిఎం పర్సనల్ బాధ్యతలు స్వీకరించిన వెంకట మోహన్ రావు ని కొత్తగూడెం ఏరియా టీబీ జీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బోకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ అశోక్ తిరుపతయ్య, పిట్ సెక్రటరీలు అంజనేయులు, జి ఎస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గణేష్, రాజ్ కుమార్ తదితర టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గురు గొలుసు దొంగల అరెస్ట్

### మూడు సెల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం, రెండున్నర తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్న పోలీసులు

### విలేకరుల సమావేశంలో పాల్వంచ డిఎస్పి వెల్లడి



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచటౌన్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈనెల 9వతేదీ సాయంత్రం సుమారు 04:30 గంటల ప్రాంతంలో పాల్వంచ గొల్లగూడెం ఏరియాలోని రేణుక అపార్ట్మెంట్స్ లో నివాసం ఉండే పెనికలపాటి అబ్రహం పీటర్ అనే 70 సంవత్సరాలు వయస్సు కలిగిన వ్యక్తి తన పని నిమిత్తం మార్కెట్ లోని షాపుకు వెళ్లి సరుకులు తీసుకొని తన మోటార్ సైకిల్ పై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఒక స్పోర్ట్స్ బైక్ పై అతని వెనకే ఫాలో అయ్యి అతని మెడలోని సుమారు 2.5 తులాల బంగారు చైన్ ని బలవంతంగా లాక్కొని అదే మోటార్ సైకిల్ పై పారిపోయారు. ఈ విషయంలో పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అదే రోజు కేసు నమోదు కాగా, ఈ చైన్ స్నాచింగ్ సమాచారం అందుకున్న వెంటనే పాల్వంచ టౌన్ పోలీస్ వారు బృందాలుగా ఏర్పడి ఇట్టి వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తు చేపట్టిన పాల్వంచ టౌన్ పోలీస్ సిబ్బంది, సి.సి.ఎస్ సిబ్బంది వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఈ ముగ్గురు వ్యక్తులను గుర్తించి పాతపాల్వంచ సమీపంలో పట్టుకోవడం జరిగింది.ముగ్గురు వ్యక్తులను విచారించగా వీరిలో ఒక వ్యక్తి జూలూరుపాడు మండలం మాచినేపేట గ్రామం కు చెందిన భుక్య వినోద్ గాను మిగిలిన ఇద్దరు వ్యక్తులు జూలూరుపాడు మండలంకు చెందిన మైనర్లుగా తెలిసింది. ఈ విచారణలో వీరు గతంలో కొత్తగూడెం 3వ టౌన్ లో , కొత్తగూడెం 2వ టౌన్ లో చైన్ స్నాచింగ్ లకు, జూలూరుపాడు పరిధిలో మిరప బస్తాలు దొంగతనం చేసినట్లు విచారణలో తెలియ వచ్చింది. ఈ వ్యక్తులు మద్యం, చెడు తిరుగుళ్ళు వంటి వ్యసనాలకు అలవాటు పడిన కారణంగా దొంగతనాలు చేసినారని విచారణలో తెలిసింది. జూలూరుపాడు మండలం, మాచినేనిపేటకు చెందిన ధుక్యా వినోద్, మరో ఇద్దరు మైనర్ వ్యక్తుల వద్ద నుంచి 23.6 గ్రాముల గోల్డ్ చైన్, 3 స్మార్ట్ మొబైల్స్, 1 మోటార్ సైకిల్ (పల్సర్- ఎన్ ఎస్ 200) స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు.

# శభాష్ జ్యోతి..

### మీ అంగన్వాడి సేవలు చిరస్మరణీయం

### అంగన్వాడి సేవల పుస్తక ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్.. జితేష్ వి పాటిల్



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – దట్టమైన అడవి ప్రాంతంలో నివసిస్తున్న చత్తీస్గడ్ వలస గొత్తి కోయల పిల్లల కోసం నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం భద్రాద్రి జిల్లా కి ఆదర్శంగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని అందుకు నిబద్ధతతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు జ్యోతి సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాద్రి జిల్లా పాత పాల్వంచలోని హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు ఎంతో నమ్మకమైనదని చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు చేర్పాలని సూచించారు. గట్టు మల్ల ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని చిన్నారుల ఆలనా పాలన చూస్తూ అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై నమ్మకం కలిగిస్తున్న ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి చేస్తున్న కృషి కి నిదర్శనంగా తాను నిర్వహిస్తున్న పనుల పట్ల ఒక పుస్తక రూపంలో దాల్చి ప్రతి ఉపాధ్యాయురాలకు ఆదర్శంగా నిలవడం స్ఫూర్తిదాయకం అన్నారు. రానున్న రోజుల్లో గట్టుమల్ల ప్రాంతంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం భద్రాద్రి జిల్లాకి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ స్వర్ణలత లెనిన, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న సూపర్వైజర్లు అంగనవాడి ఉపాధ్యాయురాళ్ళు డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



### గోదావరి ముంపు నుండి భద్రాచలాన్ని రక్షించాలి...

### పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి జరిగే నష్టాన్ని బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలి.

### పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై 'రీ సర్వే' చేయించాలి...

### కరకట్ట నిర్మాణం పనులను పరిశీలించిన సిపిఎం జిల్లా బృందం.

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం పట్టణం గోదావరి ముంపుకు గురి కాకుండా రూ 38 కోట్లతో సుభాష్ నగర్ కాలనీ వైపు నిర్మిస్తున్న కరకట్టను త్వరితగతిన పూర్తి చేయాలని, గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్‌లు అన్నారు. నిర్మాణంలో ఉన్న కరకట్ట పనులను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. అనంతరం, ఇరిగేషన్ ఈ ఈ తో మాట్లాడి కరకట్ట పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.. టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్టను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ కరకట్ట పనులు పూర్తి కాలేదని నత్తనడకన పనులు సాగుతున్నాయని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు జిల్లాలోని ముగ్గురు మంత్రులు కరకట్టను త్వరితగతిన పూర్తి చేస్తామని భద్రాచలం ముంపు నుండి రక్షిస్తామని హామీలు గుప్పించి ఆ మాటే మరిచారని అన్నారు. ప్రారంభంలో హడావుడి చేసిన మంత్రులకు కరకట్ట నిర్మాణం పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. వర్షాకాలం వచ్చే లోపు కరకట్ట పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన మంత్రులు కరకట్ట ఇంకా ఎందుకు పూర్తి కాలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం ఎంపీ,ఎమ్మెల్యేలకు ఈ సమస్య పట్టదని విమర్శించారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలానికి జరిగే నష్టానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. నిత్యం రామజపం చేసే బిజెపి వారికి భద్రాచలం రాముడు మునుగుతున్న పట్టదా అని ప్రశ్నించారు.పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.. గతంలో నిర్మించిన పాత కరకట్టను ఎత్తు పెంచి, పొడిగించి పటిష్టంగా నిర్మించేందుకు కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని అన్నారు. గోదావరి ఫ్లడ్ మాన్యువల్ ను మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కరకట్టను పూర్తి చేసి పాత కరకట్టకు నిధులు మంజూరు చేయాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ఇరిగేషన్ అధికారులతో సిపిఎం బృందం భేటీ

కరకట్ట పనులు పరిశీలన అనంతరం ఇరిగేషన్ ఈఈ,డి ఈ జేఈలతో సిపిఎం బృందం భేటీ అయింది. కరకట్ట పనులు ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈ మహమ్మద్ జానీ మాట్లాడుతూ కరకట్ట నిర్మాణంలో అంతర్భాగమైన హై లెవెల్ రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి ఎస్టిమేషన్స్ నేషనల్ హైవే అధికారులకు పంపడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి సుభాష్ నగర్ కాలనీ లోకి వరద రాకుండా తగు చర్యలు చేపడతామన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై ఆంధ్ర,తెలంగాణ అధికారులతో జాయింట్ సర్వేకు అప్పీలు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా హైదరాబాద్ ఐఐటి ఇంజనీరింగ్ నిపుణులతో సర్వే చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు.ఈ సర్వే బృందంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ అజయ్ కుమార్ ధనకొండ రాఘవయ్య కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..




**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం**

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### మాదకద్రవ్యాలు వినియోగించిన, రవాణా చేసిన పిడి యాక్టర్ నమోదు చేస్తాం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా రవాణా చేసిన పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,500 కేజీల గంజాయిని సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాకు ఒరిస్సా నుండి వయా సీలేరు ద్వారా అటవీ ప్రాంతం నుండి గంజాయి రవాణా నియంత్రించేందుకు భద్రాచలం చెక్ పోస్ట్ ద్వారా 24 గంటల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా ను అడ్డుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మాదకద్రవ్యాలు గుర్తించేందుకు రెండు నాక్కోటిక్ డాగ్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దానికి గాను రాష్ట్రస్థాయిలో అవార్డు కూడా అందుకున్నామన్నారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మాదకద్రవ్య ల వినియోగం పట్ల విద్యార్థులకు మరియు యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వాటి వినియోగం వల్ల పడే శిక్షల గురించి తెలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల లో పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగాన్ని అడ్డుకునేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలంలో డి ఎడిక్షన్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్పీ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ సింగ్, ఎక్సైజ్ సూపర్ టెంట్ జానయ్య, ఇల్లందు డి ఎస్పీ రమణమూర్తి, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాకు విచ్చేసిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బృందం




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** గనులలో ప్రమాదాలను జరగ కుండా భద్రతపై అవగాహన కలిగించుట కొరకు ఇంట్రక్టివ్ సెక్షన్ ను ఇల్లందు క్లబ్లో నిర్వహించడం కొరకు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ టి.ఆర్. కన్నన్ వారి బృంద సభ్యులతో కొత్తగూడెం ఇల్లందు బంగ్లోస్ కు విచ్చేశారు. ముందుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు పుష్పగుచ్ఛంతో టి.ఆర్.కన్నన్కి స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో గనులలో భద్రతపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఇంట్రక్టివ్ సెక్షన్, సేఫ్టీ స్టేటస్ పై రివ్యూ ఇస్తూ, సేఫ్టీ పై సజెషన్స్ ను ఇచ్చేందుకు ఈ నెల 19 న జరిగే కార్యక్రమం నిర్వహిస్తు న్నామని ఇందులో భాగంగా మంగళవారం వివిధ మైన్స్, డిపార్ట్మెం ట్లను సందర్శించి సంబంధిత అధికారులకు తగు సూచనలను సలహాలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ వేల్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్), అశోక్ కుమార్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎస్ఓటు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్, సనత్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), దిలీప్ కుమార్,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( మెకానికల్),కమలేష్ కుమార్,వర్మ,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్),సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ,ఎం)డి.సత్యనారాయణ రావు,జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు,జిఎం ఇల్లందు ఏరియా వి.కృష్ణయ్య, జిఎం (సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాసరావు, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కేజీ తివారి, జిఎం (ఈ,ఎం) సెంట్రల్ వర్క్షాప్ ఎన్. దామోదర్ రావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం. వెంకటేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డివై పిఎం గోవర్ధన్ హరీష్, వెల్ఫేర్ ఆఫీసర్ జీకేఓసి సయ్యద్ ఖలీల్ అహ్మద్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు.అభిలాష్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెట్టుబడి సహాయం విడుదల చేసినందుకు సీఎంకు, మంత్రికి పాలాభిషేకం



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు , బొమ్మ ఉదయ్ ఆధ్వర్యంలో ,తెలంగాణ రాష్ట్రం లో రైతులకు పెట్టుబడి సాయం అందచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియచేస్తూ వారి చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేసి కార్యకర్తలు , రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మార్కెట్ కమిటీ చైర్మెన్ వైస్ చైర్మెన్ యర్రగర్ల హనుమంతరావు , తల్లాడ రమేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి , మిక్కిలినేని నరేంద్ర ,అష్రీఫ్ ,లతీఫ్ నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ , వెన్న పండు , కాంపాటి వెంకన్న, బాలిని శ్రీను సాధే శంకర్, కుక్కల మహేష్ , ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ఫజల్, కోటేష్ నాయక్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వరూప రాణి , జ్యోతి తదితరులు పాల్గొన్నారు